


WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...




Contact Number
9059328777

రంగారెడ్డి సోమవారం 14-09-2026 సంపుటి: 02 సంచిక : 135 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Monday, 14-09-2026 Volume :02 Issue: 135 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani



## సారీ చెప్పలేదని
# బర్తరఫ్ చేస్తరా?

- పదవి ఉంటే ఉంటది..
  పోతే పోతదని కొండా సురేఖ క్షమాపణ చెప్పలేదు
- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి స్పష్టం
- పార్టీ వీడొద్దని పైనుంచి ఫోన్లొస్తున్నయ్
- అకారణంగా బర్తరఫ్.. బాధ కలిగించింది
- మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు

**వరంగల్,**

సారీ చెప్పలేదని మంత్రి పదవి నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేశారని ఆమె భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పేర్కొన్నారు. 'పదవి ఉంటే ఉంటది పోతే పోతది.. సారీ చెప్పమన్నం. ఎంతకాలం బతికామన్నది కాదు.. ఎలా బతికామన్నదే మాకు ముఖ్యం, ప్రజల గుండెల్లో స్థానం ఉన్నంత వరకు పదవి నుంచి తొలగించే ధైర్యం ఎవరికీ లేదు' అని తేల్చిచెప్పారు. స్థానిక వార్తలు సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదం, క్రమశిక్షణా కమిటీ నోటీసులు, ఢిల్లీలో అధిష్ఠానంతో చర్చలు, తదితర పరిణామాల నేపథ్యంలో

-మిగతా 2 లో

## ఆత్మ గౌరవం ఆర్య వైశ్యుల
# సొంతం

### తెలంగాణకు మిగులు బడ్జెట్ చూపిన ఘనుడు రోశయ్య

- అతను చూపిన బాటలోనే పనిచేస్తున్నాం
- కష్టాలు, బాధలు ఉన్నా సమాజంలో గౌరవం కోసం జీవిస్తారు
- ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ
- రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తానన్న సీఎం
- ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ



**హైదరాబాద్**

ఆర్యవైశ్య సోదరులు పేదలకు ఉదారంగా అప్పు ఇస్తారని, తాను సుదీర్ఘ కాలం రాజకీయంలో రాణించడానికి మాజీ సీఎం రోశయ్య గుర్తింపు కారణమని పేర్కొన్నారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పారని, ఆవేశానికి ఆలోచన తోడైతే భవిష్యత్ ఉంటుందని రోశయ్య సలహా ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ దూషించరని కొనియాడారు. రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయించామని, హైదరాబాద్‌తోనే తన అనుబంధం ముడిపడి ఉందని రోశయ్య చెప్పేవారని సీఎం వెల్లడించారు. ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చామని అన్నారు. తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం

-మిగతా 2 లో



02

## చైనా మరో
# ఘనత

- అంతరిక్ష మౌలిక వసతుల్లో రెండో స్థానం
- టాప్-10లో భారత్‌కు చోటు
- అమెరికా అగ్రస్థానంలో..
- హార్డ్ పవర్‌లో అమెరికా-చైనా ఆధిపత్యం
- సాఫ్ట్ పవర్‌లో ఫ్రాన్స్ ముందంజ
- 2035 వరకు చంద్రుడి పరిసరాలపైనే దృష్టి
- భవిష్యత్ పోటీకి అంతరిక్షమే వేదిక



02

## ఏఐ వేగానికి బ్రేకులు
# వేయాల్సిందే!

- సూపర్ ఇంటెలిజెన్స్‌పై టెక్ దిగ్గజాల ఆందోళన
- ఆల్ట్‌మాన్‌కు అమోడై సూచనలపై సమ్మతి
- 'డారియో చెప్పింది నిజమే' అన్న మస్క్
- ఏఐ దుర్వినియోగంతో పెను ముప్పు
- మానవ నియంత్రణ కోల్పోయే ప్రమాదం
- సైబర్ దాడులు, బయోటెర్రరిజంపై హెచ్చరిక
- స్వయం మెరుగుదల సామర్థ్యంపైనే ప్రధాన భయం


# బ్రిక్స్‌లో సదస్సులో మోదీ దౌత్య దూకుడు

- మూడు రోజుల్లో 15 ద్వైపాక్షిక భేటీలు
- 15 దేశాల ప్రతినిధులతో కీలక చర్చలు
- చైనా, రష్యా అధినేతలతో ప్రత్యేక సమావేశాలు
- రక్షణ, వాణిజ్యంపై ప్రధానంగా చర్చలు
- అంతర్జాతీయ సంస్థల అధిపతులతోనూ భేటీలు

**న్యూఢిల్లీ**

స్వదేశంలో జరిగిన బ్రిక్స్-2026 సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీ(ఛ్ఘితీవఅతీు వీశీఱ) దూకుడు చూపించారు. 18వ బ్రిక్స్ సమావేశాలకు అధ్యక్షత వహించిన మోడీ 'న్యూ ఢిల్లీ డిక్లరేషన్'(చీవష ణవశ్రీష్ట్రఱ ణవఎశ్రీఞతీఞ్‌ఱశీఅ)కు ఏకగ్రీవంగా ఆమోదం లభించడంలో కీలకంగా వ్యవహరించడమే కాకుండా ద్వైపాక్షిక సమావేశాలతో బిజీగా గడిపారు. మూడు రోజుల్లోనే ఆయన 15 సమావేశాలు నిర్వహించారు. బ్రిక్స్ దేశాధినేతలు, ప్రతినిధులతో పాటు ఈ సదస్సుకు విచ్చేసిన

-మిగతా 2 లో






# కొత్తవారికే కార్పొరేషన్లు..

### పాత వారికి పార్టీ పదవులిద్దాం

- కాంగ్రెస్ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం
- డిసెంబరులో భర్తీ చేసేందుకు సమాలోచనలు
- జీహెచ్ఎంసీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలే లక్ష్యం



**న్యూఢిల్లీ**

స్వదేశంలో జరిగిన బ్రిక్స్-2026 సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీ(ఛ్ఘితీవఅతీు వీశీఱ) దూకుడు చూపించారు. 18వ బ్రిక్స్ సమావేశాలకు అధ్యక్షత వహించిన మోడీ 'న్యూ ఢిల్లీ డిక్లరేషన్'(చీవష ణవశ్రీష్ట్రఱ ణవఎశ్రీఞతీఞ్‌ఱశీఅ)కు ఏకగ్రీవంగా ఆమోదం లభించడంలో కీలకంగా వ్యవహరించడమే కాకుండా ద్వైపాక్షిక సమావేశాలతో బిజీగా గడిపారు. మూడు రోజుల్లోనే ఆయన 15 సమావేశాలు నిర్వహించారు. బ్రిక్స్ దేశాధినేతలు, ప్రతినిధులతో పాటు ఈ సదస్సుకు విచ్చేసిన అంతర్జాతీయ సంస్థల అధిపతులతో మోడీ దౌత్య చర్చలు జరిపారు. న్యూ ఢిల్లీలోని భరత మండపంలో నిర్వహించిన బ్రిక్స్ 2026

-మిగతా 2 లో

# 25 ఏళ్లలో అమెరికాను దాటనున్న భారత్!

- చైనా తర్వాత భారత్‌దే అగ్రస్థానం
- మూడో స్థానానికి అమెరికా
- ఆర్థికవేత్త జెఫ్రీ సాక్స్ అంచనా
- చైనాతో బలమైన భాగస్వామ్యంతో వేగవంతమైన వృద్ధి
- భారత్-చైనా సంబంధాలు అత్యంత కీలకం
- వాణిజ్యం, పెట్టుబడులతో మరింత ప్రయోజనం
- ప్రపంచంలో భారత్ ప్రధాన శక్తిగా ఎదుగుతోంది
- బహుధ్రువ ప్రపంచంలో కీలక పాత్ర



**న్యూఢిల్లీ**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కేంద్ర బిందువు ఆసియా వైపు బలంగా మళ్లుతోందని ప్రముఖ ఆర్థికవేత్త జెఫ్రీ సాక్స్ అభిప్రాయపడ్డారు. రానున్న 25 ఏళ్లలో భారత్ అమెరికాను అధిగమించి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్, భారత్-చైనా మధ్య బలమైన సంబంధాలు ఉండాలని చాలా కాలంగా జెఫ్రీ సాక్స్ వాదిస్తున్నారు. పావు శతాబ్దం కంటే తక్కువ కాలంలోనే భారత్,

-మిగతా 2 లో

నేటి దర్శిని
జాతీయ తెలుగు దినపత్రిక
సత్య శోధనే మా లక్ష్యం...

# ఆత్మ గౌరవం ఆర్య వైశ్యుల సొంతం

మొదటి తరువాయి



భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారని అన్నారు . పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారని స్పష్టం చేశారు. ఆయన హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నముఖ్యమంత్రి ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తామని, వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఆర్థికలావాదేవీల్లో సలహాల కోసం ఆర్యవైశ్యులనే అడుగుతారని, సీఎంలు ఎంతమంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉన్నారని, రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని కొనియాడారు. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలమని సూచించారు. ఆర్యవైశ్యుల బిడ్డ గాంధీ అంటే ప్రపంచంలో తెలియనివారు లేరని, ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రాణత్యాగం పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యు డనేసంగతి గుర్తు చేశారు. "ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు. కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చాం. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తాం. ఆర్యవైశ్యుల సమస్యలు నేను పరిష్కరిస్తాను. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారు. పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారు" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## బ్రిక్స్‌లో సదస్సుల్లో మోదీ దౌత్య దూకుడు

మొదటి తరువాయి

అంతర్జాతీయ సంస్థల అధిపతులతో మోడీ దౌత్య చర్చలు జరిపారు.
న్యూ ఢిల్లీలోని భరత మండపంలో నిర్వహించిన బ్రిక్స్ 2026 సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోడీ ద్వైపాక్షిక చర్చలకు అధిక ప్రాధాన్యమిచ్చారు. సదస్సుకు విచ్చేసిన 11 దేశాల ప్రతినిధులతో అధికార చర్చలు సాగించిన ఆయన.. విరామాల్లో అంతర్జాతీయ సంస్థల అధికారులతోనూ ముచ్చటించారు. సదస్సుకు ముందు రోజుతో కలిపి.. మూడు రోజుల్లో మోడీ 15 ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో రక్షణ, ఇంధనం, అణుశక్తి, సంక్లిష్ట లవణాల గురించి మాట్లాడిన భారత ప్రధాని.. ఆపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కి, ఐక్యరాజ్య సమితి సెక్రటరీ అంటోనియో గుటెర్రెస్‌తోనూ భేటీ అయ్యారు. ఇక బ్రిక్స్ సమావేశాల రోజు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, ఇండోనేషియా అధిపతి, మలేషియా ప్రధాని, ఇథియోపియా ప్రధాని, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు, యూఏఈ యువరాజుతోనూ మోడీ ముచ్చటించారు. ఈజిప్ట్, నైజీరియా, బురుండీ, ఉగాండ ప్రతినిధులతోనూ ప్రధాని పలు ద్వైపాక్షిక అంశాలు చర్చించారు. ఈ దౌత్యపరమైన భేటీల్లో .. రక్షణ, వాణిజ్యం అంశాలకు ఆయన అధిక ప్రధాన్యమిచ్చారు.

## 25 ఏళ్లలో అమెరికాను
# దాటనున్న భారత్!

మొదటి తరువాయి




చైనాలు ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలుగా మారే అవకాశం ఉందని, అప్పుడు అమెరికా మూడో స్థానానికి పడిపోతుందని ఇండియా టుడేతో మాట్లాడుతూ చెప్పారు. ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థల కంటే భారత్ ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతోందని, చైనాతో సన్నిహిత ఆర్థిక, సాంకేతిక సంబంధాల ద్వారా ఆ అభివృద్ధి వేగాన్ని మరింత పెంచుకోగలదని చెప్పారు. చైనాతో జనాభా పరమైన పోకడలను పోలుస్తూ భారత్ కు ఉన్న జనాభా పరమైన సానుకూలతను కూడా సాక్స్ ప్రస్తావించారు. భారత్ జనాభా 150 కోట్లు, చైనా జనాభా 140 కోట్లు ఉన్నప్పటికీ, చైనా జనాభా తగ్గుముఖం పడుతుందని, తద్వారా భవిష్యత్తులో భారత్ అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారుతుందని ఆయన అంచనా వేశారు.
భారత్-చైనా సంబంధాలను ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన ద్వైపాక్షిక సంబంధంగా ఆయన అభివర్ణించారు. ఈ రెండు దేశాల మధ్య బలమైన సహకారం వాటి సరిహద్దులకు అవల కూడా విస్తృత ప్రభావాన్ని చూపగలదని చెప్పారు. సరిహద్దు వివాదంతో న్యూఢిల్లీ, బీజింగ్ మధ్య సంబంధాల్లో కొంత అపనమ్మకం ఉన్నప్పటికీ, ఇరు దేశాలకు బలమైన ఆర్థిక, వ్యూహాత్మక ప్రోత్సాహం ఉందని చెప్పారు.
భారతదేశానికి చైనా ఎంత అవసరమో, చైనాకు భారత్ కూడా అంతే అవసరమని సాక్స్ అభిప్రాయపడ్డారు. మెరుగైన సంబంధాలు, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యాలు, సరఫరా గొలుసు సహకారాన్ని పెంచగలవన్నారు. చైనా పెట్టుబడులు, జాయింట్ వెంచర్లు భారత దేశ ఆర్థిక విస్తరణకు మరింత ఊతమివ్వగలవని చెప్పారు. ప్రస్తుతం అన్ని పెద్ద దేశాల్లోకెల్లా భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని, అన్ని రకాల జాయింట్ వెంచర్లలో చైనా నుంచి వచ్చే విదేశీ పెట్టుబడులు ఈ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తాయని సాక్స్ చెప్పారు.
బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇచ్చిన నేపథ్యంలో ఈ కూటమి పాశ్చాత్య వ్యతిరేక కూటమిగా కాకుండా బహుళపక్ష ప్రపంచ వ్యవస్థ పరిరక్షకురాలిగా నిలవాలని కోరారు. ప్రపంచం ఇప్పటికే బహుధ్రువంగా మారిందని, అందులో భారతదేశం ఒక ప్రధాన శక్తిగా ఉందని అంతర్జాతీయ సంస్థలు, సంబంధాలు ఈ మార్పును ప్రతిబింబించాల్సిన అవసరం ఉందని జెఫ్రీ సాక్స్ అభిప్రాయపడ్డారు. తన అంచనా ప్రకారం అమెరికా, రష్యా, చైనా, భారత్ నాలుగు అగ్రరాజ్యాలుగా ఉన్నాయని, ఇవి పరస్పర సహకారంతో మెలగాల్సిన అవసరం ఉందని చెప్పారు.

# చైనా మరో ఘనత

**అంతరిక్ష మౌలిక వసతుల్లో రెండో స్థానం**
**టాప్-10లో భారత్‌కు చోటు**

**బీజింగ్ :**
అంతరిక్ష రంగంలో వేగంగా దూసుకెళ్తున్న చైనా మరో కీలక ఘనత సాధించింది. ప్రపంచ అంతరిక్ష మౌలిక వసతుల నిర్మాణంలో రెండో స్థానంలో నిలిచింది. తాజా అంతర్జాతీయ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. అమెరికా అగ్రస్థానంలో ఉండగా, జపాన్, రష్యా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, భారత్, ఇటలీ, నెదర్లాండ్స్ తదుపరి స్థానాల్లో నిలిచాయి. భవిష్యత్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థతో అంతరిక్ష మౌలిక వసతులు మరింతగా మమేకం కానుండటంతో.. రాబోయే దశాబ్దంలో ఈ రంగం ప్రపంచ భౌగోళిక-రాజకీయ, సాంకేతిక పోటీకి ప్రధాన వేదికగా మారనుందని నివేదిక పేర్కొంది. బీజింగ్‌లో జరిగిన 2026 చైనా అంతర్జాతీయ సేవల వాణిజ్య ప్రదర్శన సందర్భంగా 2026 గ్లోబల్ స్పేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెస్‌మెంట్ః నివేదికను విడుదల చేశారు. అంతరిక్షంలోని వివిధ ప్రాంతాల మధ్య అనుసం ధానానికి అవసరమైన



మౌలిక వసతుల ఆధారంగా ప్రపంచంలోని 48 ఆర్థిక వ్యవస్థలను ఈ నివేదిక అంచనా వేసింది. అంతరిక్ష మౌలిక వసతుల అంచనాలో హార్డ్‌వేర్‌తోపాటు సాఫ్ట్‌వేర్ అంశాలనూ పరిగణనలోకి తీసుకున్నారు. జీవన సహాయక వ్యవస్థలు, ప్రయోగ-రవాణా వ్యవస్థలు, సమాచార వ్యవస్థలు, ఇంధన వనరులు, చట్టాలు, నిబంధనల్ు, వివాదాల పరిష్కార యంత్రాంగాలు వంటి కీలక అంశాలను పరిశీలించారు.
హార్డ్ పవర్‌లో అమెరికా-చైనా ఆధిపత్యం
అంతరిక్ష రంగానికి సంబంధించిన సాంకేతిక, భౌతిక సామర్థ్యాల పరంగా అమెరికా, చైనా ముందంజలో ఉన్నాయని నివేదిక వెల్లడించింది. రష్యా, జపాన్, బ్రిటన్, భారత్ కూడా ఈ రంగంలో పోటీతత్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని పేర్కొంది. అంతరిక్ష రంగంలోని చట్టాలు, విధానా లు, అంతర్జాతీయ సహకారం, నియంత్రణ వ్యవస్థ లు వంటి సాఫ్ట్ పవర్ అంశాల్లో ఫ్రాన్స్, అమెరికా, చైనా, రష్యా, ఇటలీ అగ్రస్థానాల్లో ఉన్నాయి.
2035 వరకు చంద్రుడి పరిసరాలపైనే దృష్టి
2035 వరకు మానవ అంతరిక్ష కార్యకలాపాలు ప్రధానంగా భూమి-చంద్రుడి మధ్య, చంద్రుడి పరిసర ప్రాంతంలోనే కేంద్రీకృ తమై ఉంటాయని నివేదిక అంచనా వేసింది. దీనిని సిస్లూనార్ స్పేస్ అని పిలుస్తారు. 2040 తర్వాత భూమి నుంచి అంగారక గ్రహం వరకు ఉన్న అంతరిక్ష ప్రాంత అభివృద్ధి సాధ్యమయ్యే అవకాశాలు ఉన్నప్పటికీ, సమీప భవిష్యత్తులో గ్రహాల మధ్య అంతరిక్షాన్ని భారీ స్థాయిలో వినియోగించడం సాధ్యం కాదని నివేదిక స్పష్టం చేసింది. బాహ్య అంతరిక్షం భవిష్యత్తులో భౌగోళిక రాజకీయాలు, అత్యాధునిక సాంకేతికతల మధ్య పోటీకి కొత్త వేదికగా మారనుందని పేర్కొంది.

# సారీ చెప్పలేదని బర్తరఫ్ చేస్తరా?

మొదటి తరువాయి

సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించడంపై ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆదివారం వరంగల్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో వరంగల్ తూర్పు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి మాజీ మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ 'అమ్మా.. ఒక్కమాట చెప్పు.. నువ్వు ఏం చెప్పాల్సిన పనిలేదు. కాగితం మీద సారీ.. అని రాసివ్వు' అంటే 'పదవి ఉంటే ఉంటది.. పోతే పోతది అని సారీ చెప్పలేదు' అని స్పష్టంచేశారు. సురేఖది, తనది ఒకటే మాట అని చెప్పారు.
పార్టీ మారే ఆలోచన లేదు..
తాను కాంగ్రెస్ పార్టీ మారే ప్రసక్తేలేదని తాజా మాజీ



మంత్రి కొండా సురేఖ తేల్చిచెప్పారు. 'మీరెక్కడికీ వెళ్లొద్దు.. పార్టీ మిమ్మల్ని చూసుకుంటుంది. మీకు తగిన స్థానం కల్పిస్తుంది' అని తమకు పైనుంచి ఫోన్లు వస్తున్నాయని చెప్పారు. బీసీలు, మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నది రాహుల్‌గాంధీ ఆలోచన కానీ, దురదృష్టవశాత్తు తానే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ అయ్యాయని సు రేఖ ఆవేదన వ్యక్తంచేశారు. అంతమాత్రాన బాధపడటం లేదని, అకారణంగా తప్పించడమే బాధ కలిగిస్తున్నదని ఆమె చెప్పారు. ఎవరెన్ని ప్రయత్నా లు చేసినా వచ్చే ఎన్నికల్లో వరంగల్ తూర్పు టికెట్ తనదేనని ధీమా వ్యక్తంచేశారు. త్వరలో కొండా మురళికి మంచి అవకాశం రాబోతున్నదని, అందు కు తమకు సంకేతాలు వచ్చాయని వెల్లడించారు. తాను రాజీనామా చేస్తే పోటీచేయటం కాదు ద మ్ముంటే కార్పొరేటర్‌గా గెలిచి చూపించాలని ఎమ్మె ల్సీ సారయ్యకు సురేఖ సవాల్ విసిరారు.

# ఏఐ వేగానికి బ్రేకులు వేయాల్సిందే!

**సూపర్ ఇంటెలిజెన్స్‌పై టెక్ దిగ్గజాల ఆందోళన**
**ఆల్ట్‌మాన్‌కు అమోడై సూచనలపై సమ్మతి**
**'డారియో చెప్పింది నిజమే' అన్న మస్క్**
**ఏఐ దుర్వినియోగంతో పెను ముప్పు**
**మానవ నియంత్రణ కోల్పోయే ప్రమాదం**
**సైబర్ దాడులు, బయోటెర్రరిజంపై హెచ్చరిక**
**స్వయం మెరుగుదల సామర్థ్యంపైనే ప్రధాన భయం**



న్యూఢిల్లీ:
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)లో సూపర్ ఇంటెలిజెంట్ కంప్యూటర్ వ్యవస్థల వల్ల కలిగే ప్రమాదాలను ప్రస్తావిస్తూ, దాని అభివృద్ధి వేగాన్ని తగ్గించాలని ఆంత్రోపిక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డారియో అమోడై చేసిన పిలుపునకు ఓపెన్ ఏఐ బాస్ సామ్ ఆల్ట్‌మాన్, స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ మద్దతు ఇచ్చారు. సైబర్ దాడులు, బయోటెర్రరిజం కోసం ఏఐని దుర్వినియోగం చేయడం, దానిపై నియంత్రణ కోల్పోవడం వంటి తీవ్రమైన ప్రమాదాలను ఎత్తిచూపుతూ అమోడై తన వ్యక్తిగత వెబ్‌సైట్‌లో ఒక పోస్ట్ చేశారు. ఆంత్రోపిక్, దాని ప్రత్యర్థి ఓపెన్ ఏఐ సంస్థలు ఈ దశాబ్దం ముగిసేనాటికి మనందరినీ అంతం చేయగల సాంకేతికతలను తయారు చేయడానికి పోటీ పడుతున్నాయని ఆంత్రోపిక్ మాజీ పరిశోధకుడు ఒకరు హెచ్చరించిన తరుణంలోనే అమోడై ఈ పోస్ట్ చేయడం గమనార్హం. దీనిపై ఆల్ట్‌మాన్ ప్రతిస్పందిస్తూ సరిహద్దు సాంకేతికతల వేగాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉన్నదనే విషయంలో తాను అమోడైతో ఏకీభవిస్తున్నానని, గత కొన్ని వారాలుగా ఓపెన్ ఏఐలో ఇది ప్రధాన చర్చనీయాంశంగా ఉన్నదని చెప్పారు. స్వతంత్ర విశ్లేషకులకు ఉద్యోగులతో సమానమైన యాక్సెస్ ఇవ్వాలనే అమోడై ఆలోచనను సమర్థిస్తూ.. మేము కూడా అలాగే చేస్తామని ఆయన పేర్కొన్నారు. దీనిపై ఎలాన్‌మస్క్ స్పందిస్తూ డారియో చెప్పింది నిజం అని అన్నారు.
'సూపర్ ఇంటెలిజెంట్'తో నిజంగా ప్రమాదమున్నదా?
ప్రస్తుతం జరుగుతున్న ఏఐ డూమ్స్‌డే చర్చ టెర్మినేటర్ సినిమాల్లోని పరిస్థితుల చుట్టూ తిరుగడం లేదని, ఇది ప్రధానంగా మానవులు దీనిని దుర్వినియోగం చేయడం లేదా ఏఐపై నియంత్రణ కోల్పోవడంపైనే దృష్టి సారిస్తున్నదని 'ది వాల్‌స్ట్రీట్ జర్నల్' నివేదించింది. కొన్ని నెలలుగా ఏఐ అభివృద్ధి పుంజుకున్నదని, తదుపరి తరం ఏఐని నిర్మించడంలో ఏఐ స్వయంగా సహాయపడే సామర్థ్యం పెరగడమే ఇందుకు ఒక కారణమని అమోడై తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇలా స్వయం సమర్థతను పెంచుకోవడం పట్ల ఆయన హెచ్చరిస్తూ, ఇది ఏఐ వ్యవస్థలను అర్థం చేసుకునే, నియంత్రించే మానవాళి సామర్థ్యాన్ని మించిపోగలదని అన్నారు. ఆంత్రోపిక్ మాజీ పరిశోధకుడు కాక్సన్ వ్యాఖ్యలపై అమోడై మాట్లాడుతూ.. తాను ఆ వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నట్టు చెప్పారు. అయినప్పటికీ ఆంత్రోపిక్ అత్యంత బాధ్యతాయుతమైన సంస్థ అని అన్నారు. 'ఆయన మనల్ని వేలెత్తి చూపడం లేదు. పరిశ్రమ మొత్తం చాలా వేగంగా ముందుకు సాగుతున్న తీరుపైనే ఆయన ఆందోళన వ్యక్తం చేశారు' అని అమోడై తెలిపారు. నియంత్రణ కోల్పోయే సందర్భానికి వస్తే, స్వయంగా కాపీలు చేసుకోగల, స్వయంగా మెరుగుపడగల అత్యంత తెలివైన ఏఐ ఏజెంట్లు వారి సొంత లక్ష్యాలను వెతుక్కునే ప్రమాదం ఉన్నదనే భయాలు ఉన్నాయి. మరోవైపు సామర్థ్యం ఉన్న ఏఐని మానవులు కూడా వినాశనం సృష్టించడానికి అంటే కొత్తరకం వైరస్‌లను సృష్టించడం లేదా సైబర్ దాడులకు పాల్పడటం వంటి వాటికి ఉపయోగించవచ్చు.

# కొత్తవారికే కార్పొరేషన్లు..

మొదటి తరువాయి

సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోడీ ద్వైపాక్షిక చర్చలకు అధిక ప్రాధాన్యమిచ్చారు. సదస్సుకు విచ్చేసిన 11 దేశాల ప్రతినిధులతో అధికార చర్చలు సాగించిన ఆయన.. విరామాల్లో అంతర్జాతీయ సంస్థల అధికారులతోనూ ముచ్చటించారు. సదస్సుకు ముందు రోజుతో కలిపి.. మూడు రోజుల్లో మోడీ 15 ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో రక్షణ, ఇంధనం, అణుశక్తి, సంక్లిష్ట లవణాల గురించి మాట్లాడిన భారత ప్రధాని.. ఆపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కి, ఐక్యరాజ్య సమితి సెక్రటరీ అంటోనియో గుటెర్రెస్‌తోనూ భేటీ అయ్యారు. ఇక బ్రిక్స్ సమావేశాల రోజు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, ఇండోనేషియా అధిపతి, మలేషియా ప్రధాని, ఇథియోపియా ప్రధాని, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు,



యూఏఈ యువరాజుతోనూ మోడీ ముచ్చటించారు. ఈజిప్ట్, నైజీరియా, బురుండీ, ఉగాండ ప్రతినిధులతోనూ ప్రధాని పలు ద్వైపాక్షిక అంశాలు చర్చించారు. ఈ దౌత్యపరమైన భేటీల్లో .. రక్షణ, వాణిజ్యం అంశాలకు ఆయన అధిక ప్రధాన్యమిచ్చారు.

# ఉర్కొండలో కబడ్డీ సందడి..
# జిల్లా జట్లకు ప్రతిభావంతుల ఎంపిక






- ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు
- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



**ఉర్కొండ, సెప్టెంబర్ 13, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** క్రీడా ప్రతిభకు వేదికగా ఉర్కొండ మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ బాలురు, జూనియర్ బాలికలు, సబ్‌జూనియర్ బాలికల జిల్లా కబడ్డీ జట్ల ఎంపికలు ఉత్సాహభరితంగా సాగాయి. జిల్లాలోని 20 మండలాల నుంచి 300 మందికి పైగా క్రీడాకారులు తరలివచ్చి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ మంజుల శ్రీనివాసులు హాజరై ఎంపికలను ప్రారంభించారు. క్రీడాకారులు తమ ఆటతీరుతో ఆకట్టుకోగా, ప్రతిభ ఆధారంగా జిల్లా జట్లకు క్రీడాకారులను ఎంపిక చేశారు.

**రాష్ట్రస్థాయి బరిలో నాగర్‌కర్నూల్ క్రీడాకారులు**

ఎంపికైన జూనియర్ బాలురు, సబ్‌జూనియర్ బాలికల జట్లు ఈ నెల 26 నుంచి 29 వరకు సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా తరఫున పాల్గొంటాయని ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ తెలిపారు. అలాగే ఎంపికైన జూనియర్ బాలికల జట్టు వచ్చే నెల 10 నుంచి 13 వరకు ఖమ్మం జిల్లా అశ్వారావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటుందని ఆయన వెల్లడించారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు తమ సత్తా చాటేందుకు క్రీడాకారులు సిద్ధమవుతున్నారని, కబడ్డీ క్రీడకు జిల్లాలో మరింత ప్రోత్సాహం అందించేలా అసోసియేషన్ కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మ్యకల శ్రీనివాసులు, రమేష్, డాక్యా మోహన్, ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి, భారతి, గణేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

- భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం





**జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 13(నేటి దర్శిని):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మట్టి వినాయక విగ్రహాలను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పంపిణీ చేశారు. యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్‌లోని శ్రీకృష్ణ ఉడిపి హోటల్ ఎదురుగా నిర్వహించిన కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ నియోజకవర్గ ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలతో పాటు 'శ్రీ వినాయక వ్రతకల్పము' పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణానికి మేలు చేయడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజలందరూ పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, యూసుఫ్‌గూడ డివిజన్ అధ్యక్షుడు సంపత్, ఏజీ కాలనీ డివిజన్ అధ్యక్షుడు మనోజ్ యాదవ్, శ్రీను, షబ్బీర్, సజ్జు, షేక్ హైమద్, మహిళా కాంగ్రెస్ నాయకులు భాగ్యలక్ష్మి, భవాని తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై వ్యాఖ్యలు ఉపేక్షించం: నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేయాలి

- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అసత్య ప్రచారాలు చేస్తే సహించం: మాల సంఘాల నాయకుల హెచ్చరిక
- నల్గొండ జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేత




**నల్గొండ, సెప్టెంబర్ 13 (నేటి దర్శిని ):** రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురించి 'కల్పిత నాయకుడు' అనే పుస్తకాన్ని రాసి, ఆయన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న హమారా ప్రసాద్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, అతనిపై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని మాల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నల్గొండ జిల్లా ఎస్పీని మాల సంఘాల ప్రతినిధులు స్వయంగా కలసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దళితులకు, బహుజనులకు ఆశాదీపంగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్ పై ఇలాంటి కుట్రపూరిత కథనాలు అల్లడం హేయమైన చర్య అని మండిపడ్డారు. సమాజంలో ద్వేషాన్ని వ్యాప్తి చేస్తూ, పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్న వారిని దేశం నుండి తొలగించి, తక్షణమే జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో మహానాయకుల చరిత్రను వక్రీకరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అద్దంకి రవీందర్, మాల మహానాడు సంక్షేమ సంఘం రాష్ట్ర రేకుల సైదులు, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. లింగమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలు శాంతియుతంగా నిర్వహించాలి

- మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్




**మిడ్జిల్,సెప్టెంబర్ 13, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. వినాయక మండపాల నిర్వాహకులు ముందుగా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి పోలీసుల అనుమతి పొందాలని ఎస్పీ తెలిపారు. మండపాల వద్ద భద్రతా చర్యలు, వాలంటీర్ల ఏర్పాటు, విద్యుత్ భద్రత, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక శబ్దంతో డీజేలు, లౌడ్‌స్పీకర్లు వినియోగించరాదని స్పష్టం చేశారు.

**ఆన్‌లైన్ నమోదు కోసం:**
https://policeportal.tspolice.gov.in□□ (https://reference-url-citation.invalid/0)

విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ 8712659360కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల
# ఆత్మీయ సమ్మేళనం



**ఆమనగల్లు, సెప్టెంబర్ 13 (నేటి దర్శిని):** ఆమనగల్లు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 1982–83 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కడ్తాల్ లోని ఓ వ్యవసాయ క్షేత్రంలో చిన్ననాటి స్నేహితులతో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల రోజుల్లోని తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తరగతి గదుల్లో గడిపిన మధుర క్షణాలు, ఆటపాటలు, స్నేహితులతో కలిసి చేసిన అల్లరి, నాటి ఉపాధ్యాయుల బోధనలు తదితర విషయాలను గుర్తుచేసుకుంటూ సరదాగా ముచ్చటించారు. చిన్ననాటి స్నేహితులు ఇన్నేళ్ల తర్వాత మళ్లీ కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. జీవితంలో ఎవరెక్కడ స్థిరపడినా పాఠశాల రోజుల్లో ఏర్పడిన స్నేహబంధాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. పాత మిత్రులతో కలిసి కొంత సమయం గడపడం తమకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందన్నారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, భవిష్యత్తులోనూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల్లో ఆనందాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, యాదయ్య, మనోహర్, సనాతన చెన్నయ్య, చంద్రయ్య, జహంగీర్, సలీం, కృష్ణయ్య, వెంకటేష్, సురేష్ రెడ్డి,మధు, జయ రాములు, ధనుంజయ, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రామస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

- సీఐ వెంకటేశ్వర్లు




**ఆమనగల్లు సెప్టెంబర్ 13(నేటి దర్శిని):** ఆమనగల్లు మండల, పట్టణ ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. సీఐ ఎస్. వెంకటేశ్వర్లు గణేష్ మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆమనగల్లు సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. మండపాల ఏర్పాటు, నిమజ్జన వాహనాలు, నిమజ్జన మార్గాలకు సంబంధించిన వివరాలను పోలీస్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. రాత్రివేళల్లో మండపాల వద్ద కనీసం ఇద్దరు నిర్వాహకులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని సీఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## మోదీ టీమ్ దూకుడుకు బ్రేక్



మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బెంగాల్, అసోంలో గెలుపుతో మిడిసిపడిన కేంద్రంలోని బీజేపీ ముకుతాడి పడింది. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నవతరం ఆందోళన విజయవంతంగా ముగిసినప్పటి నుంచి ప్రధాని నరేంద్రమోదీ సహా కమలం పార్టీ అగ్రనేతలు 'జెన్ జీ'పై దృష్టి పెట్టాలని మంత్రులు, శ్రేణులను ఆదేశిస్తున్నారు. 12 ఏండ్లుగా గుర్తుకురాని విద్యావంతులు, యువతను ఆకట్టుకోవడానికి బీజేపీ నేతలు యూనివర్సిటీలు, ఉన్నత విద్యాసంస్థలకు వెళ్లి ప్రసంగిస్తున్నారు. ప్రధాని ముందుండి మరీ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు బీజేపీ కేంద్ర సర్కార్, ఆ పార్టీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ప్రశ్నించే ప్రతిపక్షాలు, జర్నలిస్టులు, మేధావులను ఎగతాళి చేస్తూ వారికి కొత్త పేర్లు తగిలించి వ్యంగ్యాస్త్రాలతో భయపట్టే ప్రయత్నాలు ఎంతో ఉత్సాహంతో చేస్తున్నారు. దేశంలో పాలకపక్షానికి ఎదురుగాలి మొదలైందని, అది బలపడే దిశగా కదులుతున్నదనే సూచనలను వారు గమనించారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రధాని సహా ఆ పార్టీ పెద్ద నేతలు వాడే మాటలు కాస్త మెత్తగా కనిపిస్తున్నాయి. పూర్వపు 'సమరశీల' దూషణ శైలికి వారు తాత్కాలికంగా వీడ్కోలు పలికినట్టు కనిపిస్తున్నది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని వాడిన 'దిమాగీ నక్సల్స్' అనే కొత్త తిట్టు పాత 'అర్బన్ నక్సల్'కు కొనసాగింపుగా భావించవచ్చు.ఎన్నికల ప్రచారం చూడండి నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో నాటి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించాక మోదీ పైకి కనిపించేంతగా కుంగిపోయారు. ఆయన ప్రసంగాల్లో పస లేకుండా పోయింది. పైకి వ్యంగ్యంతో ముసుగేసినా ఆయన చిరునవ్వు వెనుక బీజేపీ దౌర్బల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. కిందటి శనివారం ఆయన ఢిల్లీలోని ప్రఖ్యాత శ్రీరాం కాలేజ్ ఆఫ్ కామర్స్ శతవార్షికోత్సవాల సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తాను ఇటీవల ఎర్రకోట బురుజుల మీద నుంచి చేసిన ప్రసంగంలో వాడిన 'దిమాగీ నక్సల్' అనే మాటలకు ఈ కార్యక్రమంలో చేసిన ఉపన్యాసంలో మోదీ వివరణ ఇచ్చారు. తాను ఈ మాటలను రోగులకు హోమియో గోళీలు ఇచ్చినట్టు వదిలానని, ఈ వైద్య చికిత్సకు అనుగుణంగా రోగ లక్షణాలు మరింత బయటపడ్డాయని, 'దిమాగీ నక్సల్స్' ఒకరి తర్వాత ఒకరు బయటికొచ్చారని ప్రధాని చమత్కరించడం వింతగా ఉన్నది. మరో ఆసక్తికర అంశం ఏందంటే..జెన్‌జీ వాడే 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) వంటి మాటలు కూడా మోదీ కార్యక్రమాల్లో వినిపించడం. కాంగ్రెస్ నాయకత్వంలో దేశంలో కొన్నేండ్ల క్రితం కేంద్రంలో సాగిన యూపీఏ పాలనలో ఏ పనీ సకాలంలో సజావుగా సాగలేదని చెప్తూ, 2013లో కేదార్‌నాథ్ జలప్రళయం సమయంలో ప్రజలను నాటి సర్కార్ కాపాడలేకపోయిందని గుర్తు చేయడం ఆయన ధోరణిలో వచ్చిన మార్పు. 140 కోట్లకు పైగా ప్రజలున్న మనదేశంలో తమ సర్కార్ 2014 నుంచీ సమర్థంగా నడుపుతున్నదని చెప్పడానికి ప్రధాని అనేక ఉదాహరణలు ఇస్తున్నారు. మొత్తమ్మీద దేశంలో తన మూడో పదవీ కాలం రెండో సగంలో కనిపిస్తున్న ప్రజా వ్యతిరేకతకు ఇలా ప్రసంగాలతో మోదీ స్పందించడం, పలుకుల్లో పదును కోల్పోవడం ఇటీవలి నూతన పరిణామాలు. మోదీ ప్రధాని కావడానికి దారితీసిన 2014 లోక్‌సభ ఎన్నికల ముందు 2013లో గుజరాత్ ముఖ్యమంత్రి హోదాలో ఇదే శ్రీరాం కాలేజీలో చేసిన ప్రసంగాన్ని ఆయన గుర్తుచేసుకుంటూ మాట్లాడిన తీరు కేంద్ర సర్కార్ ఆత్మవిశ్వాసాన్ని ఎంతగా కోల్పోతున్నదనే వాస్తవానికి అద్దంపడుతున్నది.రాజకీయ వార్తలు చదవండి తన స్వరాష్ట్రం గుజరాత్‌లోని వడోదరాలో ప్రసిద్ధ మహారాజా సాయోజీరావు యూనిర్సిటీ ఆఫ్ బరోడాలో మోదీ మంగళవారం మాట్లాడారు. 'వికసిత్ భారత్ కోసం నమో' అనే పేరుతో జరిగిన ఈ కార్యక్రమంలో దక్షిణాది సూపర్ హీరోల శైలిలో ర్యాంప్ వాక్ చేసిన ప్రధాని తనను విమర్శించే వారిపై కొత్త తరహాలో విరుచుకుపడ్డారు. లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్‌గాంధీ పేరెత్తకుండా మోదీ ఆయనను ఎగతాళి చేశారు. నవీ ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్ (జేఎన్‌పీటీ) రేవు నుంచి నోయిడా సమీపంలోని దాద్రీ వరకు ప్రత్యేక రవాణా కారిడార్‌కు సాగే మార్గంలో వేగంగా సాగే సరుకు రవాణా గురించి వివరిస్తూ, 'ఇటీవల జేఎన్‌పీటీ నుంచి వడోదరా వరకూ ఒక సింగిల్ డబుల్ స్టాక్ కంటెయినర్ రైలు 250కి పైగా లారీలు మోసుకెళ్లే సరుకులను తీసుకెళ్లింది. ఇది నచ్చని నారాజ్ ఫూఫాలు (అలిగిన మామయ్యలు పరోక్షంగా రాహుల్‌గాంధీ)' ఇలా రైల్లో రవాణా భారీగా సాగితే ట్రక్ డ్రైవర్లు ఏమైపోవాలి?' అని ప్రశ్నించే అవకాశం ఉన్నది' అని మోదీ చమత్కరించారు. ఇంటి అల్లుళ్లకు ప్రత్యేక హక్కులు ఉంటాయనే భ్రమతో ఈ నారాజ్ ఫూఫాలు ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారనే తీరులో మోదీ ప్రతిపక్షాల నాయకులను దుయ్యబట్టారు. విపక్షాల నేతలను, తన సర్కార్ తీరును ఎండగట్టే మేధావులను దేశద్రోహులని పూర్వంలా ఆరోపించకుండా ఇప్పుడు దిమాగీ నక్సల్, నారాజ్ ఫూఫాలు అని ప్రధాని మాట్లాడడం బీజేపీ అగ్రనేతల్లో వచ్చిన కుంగుబాటుకు నిదర్శనం.ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండి గతంలో మనదేశంలో, ఇతర దేశాల్లో మోదీ సర్కార్ విధానాలను, మతతత్వ పోకడలను, ఛాందస భావజాలాన్ని ప్రతిపక్ష నేతలు, మేధావులు తప్పుపట్టినప్పుడు వారిని పాకిస్థాన్ వంటి శత్రుదేశంతో కుమ్మక్కయిన శక్తులుగా మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా ఆ పార్టీ నేతలు అభివర్ణించేవారు. మారిన నేపథ్యంలో ఇప్పుడు ఆ ధోరణికి బీజేపీ స్వస్తిపలికినట్టు కనిపిస్తున్నది. మరోపక్క కేంద్ర సర్కార్‌పై పోరాటాన్ని నవతరం మాదిరిగా నేరుగా చేయడంలో కాంగ్రెస్ నేత రాహుల్ విఫలమౌతున్నారు. అయితే, మోదీకి తగలని మాటల తూటాలను మాత్రం ఆయన బాగా పేలుస్తున్నారు. అందుకే బీజేపీ వ్యూహాత్మక మార్పును తన చేతల్లో, మాటల్లో అమలు చేస్తున్నది. మరోపక్క బీజేపీ మాతృసంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) సర్‌సంఘచాలక్ మోహన్ భగవత్ ప్రజలను హిందువులు, ముస్లింలు అని విడదీసి మాట్లాడే పద్ధతికి తాత్కాలికంగా స్వస్తిపలికారు. ఈ మార్పు ఆయన విదేశాల్లో ముఖ్యంగా అమెరికా వంటి పాశ్చాత్య క్రైస్తవ దేశాల్లో పర్యటిస్తూ చేస్తున్న ప్రసంగాల్లో కనిపించింది. బీజేపీ సంపూర్ణ మెజారిటీ సాధించి కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశానికి దారితీసిన 20132014 ఆరంభం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవని కాషాయ శిబిరం నేతలు గ్రహిస్తున్నారు. గడిచిన పన్నెండేండ్ల పాలనలో ప్రజల్లో నాటిన భయాలు ఇప్పుడు అంతగా లేవని కూడా వారు తెలుసుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సమస్యతోపాటు ఆర్థిక సంక్షోభం ముసురుకుంటున్న తరుణంలో తమ వ్యూహం మార్చితే తప్ప మిగిలిన పాలన ప్రశాంతంగా సాగదనే అంచనా మోదీషా ద్వయంతోపాటు మోహన్ భగవత్‌ను కూడా ఇప్పుడు నడిపిస్తున్నదని అర్థమవుతున్నది.ప్రభుత్వ ఏజెన్సీలను సంప్రదించండి


# మధ్యప్రదేశ్ సీఎం పదవికి నేను రాజీనామా చేస్తున్నా

**-అభిజీత్ దీప్కే వ్యంగ్య లేఖ**



**న్యూఢిల్లీ, (నేటి దర్శిని)**
మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడైన అభిజీత్ దిప్కే పేర్కొన్నారు. ప్రజా సేవలో తాను స్పష్టంగా విఫలమయ్యానని ఆయన వాపోయారు. ఈ మేరకు ఒక వ్యంగ్య, నకిలీ రాజీనామా లేఖను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో గిరిజన గ్రామాలకు చెందిన 30 మందికి పైగా పిల్లల అనారోగ్యం బారినపడి మరణించారు. తట్టు, మలేరియా వంటి వ్యాధుల వ్యాప్తి వల్ల వందలాది మంది పిల్లలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.కాగా, శనివారం అభిజీత్ దిప్కే ఆయా గిరిజన గ్రామాల్లో పర్యటించారు. మరణించిన గిరిజన పిల్లల కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అయిన మహిళ అభిజీత్ దీప్కే కారు వద్దకు వచ్చింది. శవ రాజకీయాలు చేయడానికి వచ్చారా? అని ఆమె ప్రశ్నించింది. ఆలస్యంగా సందర్శించడంపై ఆ యువతి నిలదీసింది. తన పర్యటన ఆలస్యానికి అభిజీత్ దీప్కే క్షమాపణలు చెప్పారు. మరింతగా ప్రశ్నలు లేవనెత్తడంతో సీజేపీ కార్యకర్తలు ఆయనను మరో కారులో అక్కడి నుంచి తరలించారు. మరోవైపు బాధిత గిరిజన కుటుంబాల పరామర్శపై సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ తనను హేళన చేయడంపై అభిజీత్ దీప్కే వ్యంగ్యంగా స్పందించారు. ఆదివారం సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య నకిలీ 'రాజీనామా లేఖ'ను ఆయన పోస్ట్ చేశారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. 'మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పదవికి నేను తక్షణమే రాజీనామా చేస్తున్నా. మధ్యప్రదేశ్ ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ఆ అవకాశంలో నేను స్పష్టంగా విఫలమయ్యాను' అని అందులో పేర్కొన్నారు. కాగా, అధికారిక చిహ్నం, సీఎంవో చిరునామా, సంతకంతో సహా అసలైనదిగా కనిపించేలా మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభాయ్ పటేల్‌ను ఉద్దేశించి రాసిన ఈ నకిలీ రాజీనామా లేఖను అభిజీత్ దీప్కే సోషల్ మీడియాలో షేర్ చేశారు. గిరిజన పిల్లల మరణాలకు తానే బాధ్యత వహిస్తున్నట్లు అందులో ప్రకటించారు. 'బాలాఘాట్‌లో 30 మందికి పైగా గిరిజన పిల్లలు మరణించిన తర్వాత, సీఎం పదవిలో కొనసాగడానికి నా అంతరాత్మ అంగీకరించడం లేదు' అని పేర్కొన్నారు. అయితే గిరిజనుల నిరసనల తర్వాతే పరిహారాన్ని రూ. 2 లక్షల నుంచి రూ. 4 లక్షలకు పెంచారని అభిజీత్ దీప్కే ఆ లేఖలో విమర్శించారు. ఒకవేళ మంత్రులు లేదా ఎమ్మెల్యేల పిల్లలైతే ఇదే పరిహారం సరిపోతుందని భావించేవారా? అని ప్రశ్నించారు. ఆరోగ్య శాఖ అధికారులను బాధ్యులను చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఆరోగ్యం, తాగునీరు, విద్య, ఇతర రంగాలలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన తీరును ఈ వ్యంగ్య రాజీనామా లేఖలో ఆయన ఎత్తిచూపారు. మరోవైపు గిరిజన పిల్లల మరణాలపై దాఖలైన పిటిషన్‌పై మధ్యప్రదేశ్ హైకోర్టు కూడా సీరియస్‌గా స్పందించింది. తాగునీరు, పారిశుధ్యం, పోషకాహార లోప నివారణ చర్యలపై ఆందోళన వ్యక్తం చేసింది. ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ, మహిళా శిశు అభివృద్ధి శాఖ, బాలాఘాట్ కలెక్టర్, ఇతర అధికారుల స్పందన కోరింది.

# సముద్ర గర్భంలో భారీగా బంగారం, వెండి నిక్షేపాలు.. కనిపెట్టిన చైనా..!



**న్యూఢిల్లీ, (నేటి దర్శిని)**
చైనా శాస్త్రవేత్తలుసముద్రగర్భంలో ఓ భారీ ఖనిజ నిధిని కనుగొన్నారు. పశ్చిమ పసిఫిక్ మహాసముద్రంలో చేపట్టిన పరిశోధనల్లో అత్యంత విలువైన బంగారం, వెండి నిక్షేపాలు పెద్ద మొత్తంలో ఉన్నట్లు గుర్తించారు. భూమిపై లభించే గనులతో పోలిస్తే ఇక్కడ బంగారం, వెండి నిల్వలు గణనీయంగా అధిక స్థాయిలో ఉండటం విశేషం. సింఘువా యూనివర్సిటీ , షాంఘై జియావో టాంగ్ యూనివర్సిటీ సహా పలు సంస్థల పరిశోధకులు 'జియాంగ్ యాంగ్ హాంగ్ 10' అనే నౌకలో ఈ యాత్రను చేపట్టారు.సేకరించిన నమూనాలను నౌకలోని ల్యాబ్‌లోనే విశ్లేషించగా ఆశ్చర్యపరిచే ఫలితాలు వచ్చాయి. ఇక్కడి ఖనిజాల్లో ప్రతి టన్నుకు 15.4 గ్రాముల వరకు బంగారం, 1,271 గ్రాముల వరకు వెండి ఉన్నట్లు తేలింది. ఈ నిక్షేపాలు చైనా ప్రత్యేక ఆర్థిక మండలి పరిధిలోని సముద్ర భాగంలో ఉన్నాయి. సముద్ర అంతర్భాగంలో 700 నుంచి 1,500 మీటర్ల లోతులో ఈ హైడ్రోథర్మల్ క్షేత్రం ఉంది. ఇక్కడ సముద్రపు నీటి ఉష్ణోగ్రత 315 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉన్నట్లు గుర్తించారు. మూడు పెద్ద శంఖాకార నిర్మాణాలతో ఉన్న ఈ ఖనిజ క్షేత్రం భవిష్యత్తులో ప్రపంచస్థాయి సముద్రగర్భ నిక్షేపంగా మారే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. బంగారం, వెండితోపాటు రాగి, ఇనుము, జింక్ వంటి ఇతర కీలక ఖనిజాలు కూడా ఇక్కడ పుష్కలంగా ఉన్నాయి. ఈ నిక్షేపాల పూర్తిస్థాయి పరిమాణం, ఆర్థిక ప్రయోజనాలను అంచనా వేయడానికి 2027లో మరింత కచ్చితత్వంతో కూడిన సర్వేలు చేపట్టాలని చైనా యోచిస్తోంది. అయితే ఇంత లోతులో ఉన్న హైడ్రోథర్మల్ క్షేత్రాల నుంచి ఖనిజాలను వెలికితీయడం సాంకేతికంగా చాలా సంక్లిష్టమైన ప్రక్రియ. ప్రస్తుతం ఇలాంటి మైనింగ్


# మేకప్స్, హెయిర్ స్టైల్స్ కోసం కోట్లలో ఖర్చుపెడుతున్న ఇజ్రాయెల్ ప్రధానులు..!



**న్యూఢిల్లీ, (నేటి దర్శిని)**
ఇజ్రాయెల్ ప్రధానమంత్రులు తమ మేకప్ కోసం, జుట్టు స్టైల్ కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. గత ఏడేళ్ల నుంచి మేకప్‌లు, హెయిర్ స్టైల్స్ కోసం వారు ప్రజాధనాన్ని భారీగా ఖర్చు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. 2019 నుంచి 2026 ఆగస్టు మధ్య కాలంలో సుమారు 4.7 లక్షల డాలర్లు (దాదాపు రూ. 4.49 కోట్లు) ఈ అవసరాల కోసం వెచ్చించారు. ఇందులో ఏకంగా 90 శాతం ప్రస్తుత ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఆయన భార్య సారా నెతన్యాహు మేకప్, హెయిర్ స్టైల్ కోసం ఖర్చు కావడం గమనార్హం.సమాచార స్వేచ్ఛ ఉద్యమం తరఫున న్యాయవాది యారా వింక్లర్-షాలిట్ దాఖలు చేసిన అభ్యర్థనతో ఈ వివరాలు బయటకు వచ్చాయి. ప్రధానమంత్రి కార్యాలయం నెలల తరబడి ఈ సమాచారాన్ని ఇచ్చేందుకు నిరాకరించినా, చివరికి చట్టపరమైన ఒత్తిడితో వెల్లడించాల్సి వచ్చింది. ఇజ్రాయెల్ మీడియా సంస్థ 'యెడియోట్ అహ్రోనోత్' ప్రచురించిన కథనం ఆధారంగా అంతర్జాతీయ వార్తా సంస్థలు ఈ వ్యవహారాన్ని రిపోర్ట్ చేశాయి. నెతన్యాహు హయాంలో ఈ ఖర్చులు విపరీతంగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఉదాహరణకు ఈ ఖర్చు 2023లో 1.03 లక్షల డాలర్లుగా ఉండగా.. 2025లో 1.11 లక్షల డాలర్లకు చేరింది. అదే సమయంలో, 2022లో మాజీ ప్రధానులు నఫ్తాలి బెన్నెట్, యాయిర్ లపిడ్ ఇద్దరూ కలిపి కేవలం 27,600 డాలర్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ వ్యత్యాసం నెతన్యాహు దంపతుల తీరుపై తీవ్ర విమర్శలకు తావిస్తోంది. గాజాతో యుద్ధం జరుగుతున్న సమయంలోనూ నెతన్యాహు దంపతులు తమ వ్యక్తిగత గ్రూమింగ్‌పై ఖర్చు చేయడం వివాదాస్పదంగా మారింది. 2023 అక్టోబర్ 7 దాడుల తర్వాత నెతన్యాహు దంపతుల మేకప్ ఖర్చు పెరిగింది. వారు 2023 సెప్టెంబర్-నవంబర్ మధ్య కాలంలో జుట్టు స్టైలింగ్ కోసం సుమారు 2,600 డాలర్లు, మేకప్ కోసం 1,580 డాలర్లు ఖర్చు చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. విదేశీ పర్యటనల్లోనూ ఈ మేకప్ ఖర్చులు భారీగానే ఉన్నాయి. 2025లో వాషింగ్టన్ పర్యటనకు 13,500 డాలర్లు, 2024లో మరో పర్యటనకు 11,500 డాలర్లు జుట్టు, మేకప్ కోసమే వెచ్చించారు. ప్రధానమంత్రి కార్యాలయం ఈ వివరాలను ఆలస్యంగా వెల్లడించింది. అంతేగాక 'రాష్ట్ర భద్రత' కారణం చూపుతూ హెయిర్ స్టైలిస్టులు, మేకప్ ఆర్టిస్టుల పేర్లను తొలగించింది. నగలు, వ్యక్తిగత దుస్తుల వంటి ఇతర ఖర్చుల వివరాలు ఇచ్చేందుకు నిరాకరించడంతో ఈ అంశంపై న్యాయపోరాటం కొనసాగుతోంది.

# ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య..

- జైపూర్‌లో అత్యవసర ల్యాండింగ్
-భోపాల్ నుంచి ఢిల్లీ వెళ్తుండగా ఘటన
-ప్రయాణికులు, సిబ్బంది సురక్షితం
-సాంకేతిక సమస్యతో దారి మళ్లింపు
-ఆదివారం ఉదయం 9.40 గంటలకు జైపూర్‌లో ల్యాండింగ్
-సమస్యకు కారణాలపై స్పష్టత కరవు
-రెండు రోజుల క్రితం ఇండిగో విమానానికీ సాంకేతిక సమస్య




**న్యూఢిల్లీ, (నేటి దర్శిని)**
భోపాల్ నుంచి ఢిల్లీ వెళ్తున్న ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో జైపూర్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. ఈ ఘటన ఆదివారం ఉదయం జరిగింది. విమానంలోని ప్రయాణికులు అందరూ సురక్షితంగా ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలివి. ఎయిరిండియా సంస్థకు చెందిన ఏఐ-1886 అనే విమానం మధ్యప్రదేశ్, భోపాల్ నుంచి ఆదివారం ఉదయం ఢిల్లీకి బయల్దేరింది.ఉదయం 8.25 గంటలకు భోపాల్ నుంచి బయల్దేరాల్సి ఉంది. అయితే, కాస్త ఆలస్యంగా 8.47 గంటలకు బయల్దేరింది. షెడ్యూల్ ప్రకారం ఈ విమానం ఉదయం 9.55 గంటలకు ఢిల్లీలో ల్యాండ్ అవ్వాలి. కానీ, విమానంలో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా రాజస్థాన్‌లోని జైపూర్‌కు మళ్లించాల్సి వచ్చింది. చివరకు 9.40 గంటల సమయంలో జైపూర్‌లో సేఫ్‌గా ల్యాండ్ అయింది. విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నారని విమానయాన సంస్థ వెల్లడించింది. అయితే, విమానంలో తలెత్తిన సాంకేతిక సమస్య ఏంటి అనే వివరాలు మాత్రం తెలియరాలేదు. విమానాన్ని జైపూర్‌లో ల్యాండ్ చేయడం వల్ల ఎలాంటి ప్రమాదం జరగకుండా నివారించగలిగినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. విమానాల్లో ఇటీవల పలు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. రెండు రోజుల క్రితం ఇండిగో విమానానికి కూడా శుక్రవారం ఇలాంటి సాంకేతిక సమస్యే తలెత్తింది. నాగ్‌పూర్ నుంచి విమానం హైదరాబాద్ వస్తుండగా సాంకేతిక సమస్య తలెత్తింది. విమానం బయల్దేరిన కాస్సేపటికే ఈ సమస్యను గుర్తించారు. వెంటనే తిరిగి విమానాన్ని నాగ్‌పూర్ ఎయిర్‌పోర్టులోనే ల్యాండ్ చేశారు. ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారు. తర్వాత వేరే విమానంలో వారిని హైదరాబాద్ తీసుకొచ్చారు.

## జడ్చర్ల నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన

- బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి


బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**మిడ్జిల్ సెప్టెంబర్ 13 (నేటి దర్శిని):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జడ్చర్ల నియోజకవర్గ ప్రజలకు బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అలాగే మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మకు శ్రీ వినాయకుడి ఆశీస్సులు లభించి, ఆమె ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం కలగాలని జనార్దన్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రజలంతా వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, సోదరభావంతో నిర్వహించాలని ఆయన కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని సూచించారు. శ్రీ వినాయకుడి కృపతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆరోగ్యంతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# జాతీయ త్రోబాల్‌లో స్వర్ణం.. అక్షితకు ఘన సన్మానం

- భారత జట్టుకు ఎంపికై ఏషియన్ ఛాంపియన్‌షిప్‌కు సిద్ధం
- రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేసిన చాకలి శేరిపల్లి సర్పంచ్ మాచర్ల శ్రీశైలం







**చింతపల్లి, సెప్టెంబర్ 13 (నేటి దర్శిని):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, చింతకుంట జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆకుల అక్షిత జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో సత్తా చాటి స్వర్ణ పతకం సాధించి, ఇప్పుడు భారత జట్టుకు ఎంపిక కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మాచర్ల శ్రీశైలం అక్షితను ఘనంగా సన్మానించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.గత నెలలో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో నిర్వహించిన జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో తెలంగాణ జట్టు తరపున పాల్గొన్న అక్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జట్టుకు స్వర్ణ పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. జాతీయ స్థాయిలో ఆమె ప్రదర్శనను గుర్తించిన ఎంపిక కమిటీ భారత త్రోబాల్ జట్టుకు అక్షితను ఎంపిక చేసింది.శ్రీలంకలోని నిగాంబో ఇండోర్ స్టేడియంలో నవంబర్ 19 నుంచి 23వ తేదీ వరకు జరగనున్న ఏషియన్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున అక్షిత ప్రాతినిధ్యం వహించనుంది. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన అక్షిత చింతకుంట ప్రాంతంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని గ్రామస్తులు పేర్కొన్నారు. కళాశాల సిబ్బంది అభినందనలు కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లక్ష్మీ, జోనల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పీడీ సుష్మా, పీఈటీ సుజాత, కోచ్ సతీష్‌తో పాటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు అక్షితను ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించి, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కడం ఎంతో గర్వకారణమని వారు తెలిపారు. శ్రీలంకలో జరిగే ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లోనూ అక్షిత అద్భుత ప్రతిభ కనబరిచి భారతదేశానికి పతకం తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పగడాల వెంకటయ్య, ఆకుల ఎల్లమ్మ, శ్రీను, ఉడతల శీను, కేశగోని వెంకటయ్య, పుప్పాల బాలయ్య, యాదయ్య, కొండల్, శ్రీశైలం, పెద్దయ్య, శంకరయ్య, బాలగోని మల్లయ్య, నారయ్య, మైసయ్య, ముత్యాలు, మారెమ్మ, జంగయ్య, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి ఘన సత్కారం



**రామగిరి, సెప్టెంబర్ 13, (నేటి దర్శిని):** రజక సంఘం జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బండి రంజిత్ కుమార్ ఆధ్వర్యం లో రామగిరి మండల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తులసీ రామ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం నిస్వార్థంగా దాదాపుగా 30 సంవత్సరాలుగా ఓకె పార్టీ లో ఉండి పార్టీ కోసం పని చేస్తున్న ఒక సామాన్య కార్యకర్తని గుర్తించి మండల అధ్యక్ష పదవి ఇచ్చినటువంటి తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కు,మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తులసీ రామ్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బేగంపేట వార్డు సభ్యులు మదాసి శ్రీనివాస్,రామగిరి మండల అధ్యక్షుడు ధర్మల రాజయ్య,సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు పొన్నం సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి బండి మొండయ్య,చెలికట్ల మల్లేష్,కోదూరుపాక భీమయ్య,ఉల్లగుల రాజయ్య,కొల్లూరి రాములు,బండి అంకుల్,ఎదుల్ల సదయ్య, సి హెచ్.ఐలయ్య,జంగపల్లి లింగయ్య, మాదాసి రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణం ను పరిరక్షిద్దాం-ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 13 (నేటి దర్శిని):** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు వద్ద వినాయక నిమజ్జనం కొరకు తీసుకోవాల్సిన చర్యల పై మరియు నిమజ్జనం కొలను వద్ద జరుగుతున్న పనులను సీఎంసీ ఇంజనీరింగ్ విభాగం ,అన్ని విభాగాల అధికారులు, సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ సీఐ రాజు, తాజా మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పరిశీలించిన పియేసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూనే.. పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉన్నతమైన లక్ష్యంతో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మట్టి వినాయకులను పూజించాలని, భక్తితో పాటు ప్రకృతి పట్ల బాధ్యతను కలిగి ఉండడం మనందరి ధర్మం. ఈ వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించి, పర్యావరణహితమైన పండుగను జరుపుకోవాలని తెలియచేశారు.వినాయక పండుగ సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగినది అని, ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, వినాయక మండపాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రశాంతమైన వాతావరణం లో పండుగ నిర్వహించుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వినాయక మండపాల నిర్వాహకులకు తెలియచేశారు.వినాయక నిమజ్జనం కొరకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగినది. వినాయక నిమజ్జనం కొలనులో ఉన్న నీరును పూర్తిగా తొలగించి, కొలను శుభ్రపరచి, రంగులు వేయడం జరిగినది అని, మంచి నీటి తో కొలను ను నింపాలని,వినాయక నిమజ్జనం కోసం వచ్చే ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్, రక్షణ, ఏర్పాట్లు చూడాలని, ట్రాఫిక్ కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు తెలియచేశారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక భాధ్యత అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మట్టి వినాయకులను పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాల వలన చెరువులు కలుషితం అవుతాయి అని, చెరువులను కలుషితం కాకుండా చూడాలని, చెరువులను సంరక్షించుకోవాలని ,చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియచేశారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

- సెంటనరీ కాలనీలో వీరేశ్వర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం




**రామగిరి, సెప్టెంబర్ 13, (నేటి దర్శిని):** పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని వీరేశ్వర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంటనరీ కాలనీలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాలను వినియోగించాలనే అవగాహన కల్పించడంతో పాటు,ప్రజలకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్,రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని,అందువల్ల ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని,పర్యావరణహిత వినాయక చవితిని నిర్వహిస్తూ,భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.మట్టి గణపతి విగ్రహాల వినియోగంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొప్పుల గణపతి,కటకం కమలాకర్,వీరగోని సంతోష్,గొర్ల కుమార్,కట్ల సంతోష్,రేగళ్ల రవి,మడికొండమహేందర్,గాండ్ల సతీష్,బోయినపల్లి శ్రీకాంత్,రావు తిరుమల్, సంజీవ్,చిరంజీవి, వినయ్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భవాని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆవిర్భావం

- ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ బోహిని దర్శన్
- జేఏసీ నేతలు ఆదిరాల రవికుమార్, శ్రీరామ్, శేషారావు
- కార్మికులకు నూతన గుర్తింపు కార్డులు అందజేత





**హైదరాబాద్, సెప్టెంబర్ 13 (నేటి దర్శిని):** పాతబస్తీ కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని జియాగూడ కేంద్రంగా 'జై భవాని భవన నిర్మాణ కార్మిక సంఘం' పేరిట భవన నిర్మాణ కార్మికుల నూతన సంఘం ఆవిర్భవించింది. జై భవాని భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన అధ్యక్షుడుగా జె.ప్రవీణ్సాగర్, ఉపాధ్యక్షుడుగా డి.కోటయ్య యాదవ్, ప్రధానకార్యదర్శిగా కోశిక శ్రీనివాసులు, కార్యదర్శిగా తన్నీరు రాంబాబు, కోశాధికారిగా బి.రమేష్ గౌడ్లతో పాటు 60 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎన్నికయ్యారు ఈ మేరకు జియాగూడలోని 2 బీహెచ్ కు డిగ్నిటీ హౌసింగ్ కాలనీ(డబుల్ బెడ్రూమ్ కాలనీ)లో ఆదివారం సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారంతో పాటు నూతన కార్యాలయ ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. సంఘం నూతన అధ్యక్షుడు జె.ప్రవీణ్ సాగర్, ప్రధానకార్యదర్శి కోశిక శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ బోహిని దర్శన్, ఆదిరాల రవికుమార్లతో పాటు భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రేటర్ హైదరాబాద్ జేఏసీ అధ్యక్షుడు తన్నీరు శ్రీరామ్, గ్రేటర్ ప్రధానకార్యదర్శి తన్నీరు వెంకట శేషారావు, కోశాధికారి చంబేటి ఆనందరావు, భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్టీ సీనియర్ నేత శ్రీధర్సాగర్, కుల్సుంపురా పోలీస్ ఇన్స్పెక్టర్ ఎ.రాములు తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి జై భవాని భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యాలయాన్ని ప్రారంభించడంతో పాటు సంఘం నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బోహిని దర్శన్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ప్రజలందరికీ ఇళ్లు నిర్మించి ఇచ్చే భవన నిర్మాణ కార్మికుల్లో ఇళ్లు లేని వారందరికీ కూడా సొంతిళ్లు నిర్మించి ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో భవన నిర్మాణ కార్మికులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆదిరాల రవికుమార్, గ్రేటర్ సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీరామ్, వెంకట శేషారావు మాట్లాడుతూ జియాగూడ పరిసరాల్లోని భవన నిర్మాణ కార్మికులు ఏకమై సంఘం ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం అన్నారు. భవన నిర్మాణ కార్మికులందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు, లేబర్ కార్డులు జారీ చేయిస్తామన్నారు. కార్మికుల ప్రమాద బీమా డబ్బులు రూ.10 లక్షలకు పెంచాలని, లేబర్ అడ్డాల్లో కనీస వసతులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జై భవాని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు జె.ప్రవీణ్ సాగర్, ప్రధానకార్యదర్శి కోశిక శ్రీనివాసులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని, సంఘం కార్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ కార్మికులు తమ సంఘంలో సభ్యత్వం నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేత నర్సింగ్రావు, పలువురు భవన నిర్మాణ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తేజ హెల్పింగ్ హ్యాండ్స్ వారి సహకారంతో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలోమట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ

**మునుగోడు సెప్టెంబర్ 13 (నేటి దర్శిని):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో లితేజ హెల్పింగ్ హాండ్స్ హైదరాబాద్ వారి సహకారంతోస్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి విగ్రహాలు భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తేజ హెల్పింగ్ హాండ్స్ వారు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం సంస్థాన్ నారాయణపురం గ్రామంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఒక్క మండపంలో మట్టి విగ్రహాలని అందిస్తాము అని అన్నారు అదేవిధంగా వచ్చే సంవత్సరం వినాయక చవితి పండగకు పిఓపి విగ్రహాలని వాడకుండా మట్టి వినాయకుల సంస్థాన్ నారాయణపురం గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో తేజ హెల్పింగ్ హాండ్స్ సమస్త సభ్యులు, నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి యాదవ్, పిఏసి డైరెక్టర్ ఉప్పల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి రేవనపల్లి గోపాల్, మారగోని శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల



నాగరాజు, విలేకరులు కొండా శ్రీకాంత్ గౌడ్, ఉప్పల వెంకటేష్, చిలువేరు సంజీవ, కొత్త బాలరాజ్ గౌడ్,చిలివేరు సైదులు,రాపర్తి బుచ్చయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దగోనిగిరి గౌడ్, బానోతు కిరణ్ నాయక్, గణేష్ నాయక్,వడ్డేపల్లి ప్రసాద్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ కోతలపై కన్నెర్ర చేసిన నిజాంపేట్ గ్రామస్తులు రహదారిపై రాస్తారోకో



**నారాయణఖేడ్,సెప్టెంబర్ 13 (నేటి దర్శిని):** విద్యుత్ కోతలను నిరసిస్తూ నిజాంపేట్ మండల రైతులు, ప్రజలు రోడ్డుపై ఆదివారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటలు నాణ్యమైన విద్యుత్ రావడం వల్ల పుష్కలంగా పంటలు పండాయని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది అన్నారు.ప్రస్తుతం కనీసం 7 గంటల కరెంటు కూడా ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, అప్పుడప్పుడు వచ్చే కరెంట్ కూడా లోవోల్టేజి ఉండడం వల్ల మోటర్లు పనిచేయక పంటలు ఎండుతున్నాయి అన్నారు.అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేరని,ఇదే విధంగా కొనసాగితే రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.లో ఓల్టేజ్ సమస్యను తీర్చాలని,కోతలు లేని నిరంతరా కరెంట్ ఇవ్వాలని,లేనియెడల రైతుల ఆగ్రహానికి ప్రభుత్వం,అధికారులు గురికావాల్సి వస్తుంది అని హెచ్చరించారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.79 కోట్ల 58 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నాలల విస్తరణ పనులు

- వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు
- నాలల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు ఉపశమనం
- త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ,



**రంగారెడ్డి జిల్లా , సెప్టెంబర్ 13 (నేటి దర్శిని):** చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ కాలనీ లో జరుతున్న పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు నాల విస్తరణ పనులలో భాగంగా రూ.18 కోట్ల 92 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఆర్సీసీ బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను, ఆర్సీసీ బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం మరియు నాల విస్తరణ నిర్మాణం పనులను తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పరిశీలించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ SNDP ఫేస్ 2 లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.79 కోట్ల 58 లక్షల రూపాయలతో అంచనా వ్యయం తో నాలల విస్తరణ పనులు చేపట్టడం తో ఎన్నో ఏండ్ల వరద ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, దానిలో భాగంగా రూ.18 కోట్ల 92 లక్షల రూపాయలతో పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు నూతనంగా చేపట్టబోయే నాల విస్తరణ పనులను వేగంగా చేయాలని,పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని .ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరనుంది అని, నాలా విస్తరణ పనులకు అందరూ సహకరించాలని , ఒక్కప్పుడు వరదలు వస్తే కంటి మీద కునుకు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళన తో ఇబ్బందులకు గురయ్యేవారు అని, కానీ నేడు సమస్య లేకుండా మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగినది అని,నాలల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభించింది అని ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రధాన్యత లో విస్తరణ పనులు చేపట్టాలని ,నాలల విస్తరణ పనులలో వేగం పెంచాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులకు తెలియచేశారు.

నాలల విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, నాలల విస్తరణ పనులు సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని, ప్రధాన రహదారుల పై పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని , నాలల నిర్మాణం సమయంలో నీటి ప్రవాహం సాఫీగా సాగేలా లెవల్స్ ను నిర్ధారించుకొని పనులు చేపట్టాలని, వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , వరద ముంపు మళ్ళీ పునరావృతం కాకుండా నాలల విస్తరణ నిర్మాణం పనులు చేపట్టాలని తెలియచేసారు.నాలల విస్తరణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, నాల విస్తరణ పనులు పై అధికారులకు పలు సలహాలు ,సూచనలు ఇవ్వడం జరిగినది .ప్రతి వర్షానికి వరద నీరు కాలనీలు ముంచెత్తడం జరుగుతుంది అని, సమస్య శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపట్టడం జరుగుతుంది అని, భవిష్యత్తు లో వరద సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకొని నాల విస్తరణ పనులు చేపడుతున్నాం అని, నాల విస్తరణ మరియు ,=జజ బాక్స్ డ్రైన్ నిర్మాణము వలన ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలుగుతుంది అని, ప్రజలకు సాంత్వన చేకూరుతుంది అని, పనులు పూర్తిచేయాలని అధికారులకు తెలియచేసారు.

పనుల విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని, వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజా అవసరాల దృష్ట్యా అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా విస్తరణ నిర్మాణ పనులను చేపట్టడం జరిగినది అని, యుద్ధప్రాతిపదికన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,నాల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుడదని, పనుల లో వేగం పెంచాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని త్వరితగతిన నాల విస్తరణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేసారు. నాలల విస్తరణ పై ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తప్పకుండా పరిష్కరిస్తామని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని ఏ చిన్న సమస్య ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని అధికారులకు తెలియచేసారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్,సెప్టెంబర్ 13 (నేటి దర్శిని):** నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆదివారం ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు.సిర్గాపూర్ మండలం సుల్తానాబాద్ గ్రామానికి చెందిన పారమ్మకు రూ,12,000లు. వాసర్ గ్రామానికి చెందిన విట్టల్ రావుకు రూ,25,500లు,కంగ్టి మండలం దెగుల్వాడి గ్రామానికి చెందిన ఉజ్వల విట్టల్ రెడ్డికు రూ,32,500లు, నాగల్ గిద్ద మండలం ఇరక్ పల్లి తండాకు చెందిన రాథోడ్ శోబా బాయికి రూ,12,000లు,నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని చాంద్ ఖాన్ పల్లికి చెందిన జోగి యాదమ్మకు రూ,13,500ల చెక్కులను అందజేశారు.ఆయనతోపాటు నాయకులు ర్యాకల గోపాల్,విట్టల్,మాజీ సర్పంచులు రాజు నాయక్,రవీందర్ నాయక్,సురేష్, మాజీ ఉపసర్పంచ్ భూషణం,ఈశ్వర్, సద్దాం,దస్తగిరి, దేవేందర్,శివాజీ పటేల్,రఫీమోద్దిన్, రమేష్,మచ్చేందర్, గోవర్ధన్ రెడ్డి,ప్రశాంత్ సాగర్,చింటూ నరేష్ తదితరులు ఉన్నారు.

## బిజెపి అధికార ప్రతినిధిని నిలదీసిన నాయకులు






**నారాయణఖేడ్, సెప్టెంబర్ 13 (నేటి దర్శిని):** ఖేడ్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీలో నాయకుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా వర్గపోరు కొనసాగుతుంది.బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప ఆది వారం ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయ్ పాల్ రెడ్డితో కలిసి పట్టణంలోని కార్తికేయ బ్యాంకెట్ హాలులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశం ముగించి వారు బయలుదేరుతుండగా స్థానిక బిజెపి నాయకులు రజినీకాంత్ మరికొందరు పార్టీ నాయకులు,కార్యకర్తలు సమావేశ స్థలానికి చేరుకొని సంగప్పను నిలదీశారు.అనేక ఏళ్లుగా పార్టీ జెండాను,అనుబంధ సంఘాలను కాపాడుతున్నామని,పార్టీ కోసం కేసులు కూడా పెట్టుకొని జైలుకు వెళ్ళామని,స్థానిక నాయకులకు కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా రహస్యంగా సమావేశం నిర్వహించడమేమిటి అని ప్రశ్నించారు.తాను పార్టీ తరపున కౌన్సిలర్ గా సైతం పోటీ చేశానని,ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఇలా సమావేశం ఏర్పాటు చేయడమేమిటి అని నిలదీశారు.సంగప్ప ఉండేది హైదరాబాద్ లో అమావాస్య,పున్నమికి నారాయణఖేడ్ వచ్చి స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వకుండా ఇలా రహస్యంగా సమావేశం నిర్వహిస్తే భవిష్యత్తులో పార్టీ పరిస్థితి ఏమిటి అన్నారు.ఇలా నిలాదీస్తుండగానే సంగప్ప అక్కడినుండి మెల్లగా జారుకున్నారు.

## ఆర్. కృష్ణయ్య జన్మదినం సందర్భంగా బీసీ సేన ఆధ్వర్యంలో రక్తదానం

- రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్ తదితరుల హాజరు




**రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 13 (నేటి దర్శిని):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య జన్మదినం సందర్భంగా బీసీ సేన ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్. కృష్ణయ్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ బీసీల అభ్యున్నతికి మరింతగా పాటుపడాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో భాగంగా రక్తదానం వంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు సూప్ప ప్రకాష్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్, షాద్‌నగర్ పట్టణ అధ్యక్షురాలు కే. సరస్వతి, ఉపాధ్యక్షురాలు పద్మ, బీసీ నాయకులు రవికుమార్ గౌడ్‌తో పాటు షాద్‌నగర్, చేవెళ్ల నియోజకవర్గాల బీసీ సేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజినెస్

# స్థిరంగా బంగారం, వెండి ధరలు

హైదరాబాద్, సెప్టెంబర్ 13

దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఆదివారం స్థిరంగా కొనసాగాయి. గత కొద్ది రోజులుగా ధరల్లో స్వల్ప హెచ్చుతగ్గులు కనిపించినప్పటికీ, ఆదివారం మాత్రం ప్రధాన ధరల్లో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ప్రస్తుతం ధరలు కొంత స్థిరంగా ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,41,700గా నమోదైంది. అదే సమయంలో 24 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,54,580 వద్ద కొనసాగుతోంది. గత వారంతో పోల్చితే బంగారం ధరల్లో పెద్దగా మార్పులు చోటుచేసుకోలేదు. స్వల్ప హెచ్చుతగ్గులు మినహా ధరలు దాదాపు స్థిరంగానే ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇక వెండి ధర విషయానికి వస్తే కిలో వెండి రూ.2,50,000గా పలుకుతోంది. గత వారం రోజుల్లో వెండి ధరలో సుమారు రూ.5,000 మేర తగ్గుదల నమోదైంది. అయితే ఆదివారం మాత్రం వెండి ధరలో ఎలాంటి మార్పు కనిపించలేదు. అంతర్జాతీయ మార్కెట్లలో పరిణామాలు,



డాలర్‌తో రూపాయి మారకం విలువ, దేశీయ డిమాండ్, పెట్టుబడిదారుల కొనుగోళ్లు వంటి అంశాలు బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపుతుంటాయి. రానున్న రోజుల్లో ఈ అంశాల ఆధారంగా ధరల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని మార్కెట్ పరిశీలకులు భావిస్తున్నారు.

# పెరగనున్న రెపో రేటు..

- రుణగ్రహీతలపై ఈఎంఐ భారం!




**ముంబై:**
బ్యాంకుల్లో వివిధ రకాల రుణాలు తీసుకున్న వారికి భారం పెరిగే అవకాశముంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వచ్చే అక్టోబర్, డిసెంబర్ ద్వైమాసిక సమీక్షా సమావేశాల్లో రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున పెంచవచ్చని ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. క్రూడాయిల్ ధరలు పెరగడంతో ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉందని ఎస్‌బీఐ రీసెర్చ్ పేర్కొంది. ఈ పరిస్థితుల్లో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఆర్‌బీఐ రెపో రేటును పెంచే అవకాశం ఉందని తెలిపింది. ప్రస్తుతం రెపో రేటు 5.25 శాతంగా ఉంది. రెపో రేటు పెరిగితే బ్యాంకుల రుణాలపై వడ్డీ రేట్లు పెరిగే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా రెపో రేటుతో అనుసంధానమైన గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై ప్రభావం పడవచ్చు. దీంతో ఇప్పటికే రుణాలు తీసుకున్న వారి నెలవారీ ఈఎంఐలు పెరిగి కుటుంబ బడ్జెట్‌పై అదనపు భారం పడే అవకాశం ఉంది. ద్రవ్యోల్బణం, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరల పరిస్థితి, దేశ ఆర్థిక పరిణామాలను పరిగణనలోకి తీసుకుని ఆర్‌బీఐ తదుపరి సమీక్షల్లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. రెపో రేటు పెంపు అమలైతే కొత్తగా రుణాలు తీసుకునే వారితో పాటు ఇప్పటికే రుణాలు చెల్లిస్తున్న వారిపైనా ప్రభావం పడనుంది.

# పెరిగిన నిత్యావసరాల ధరలు

**హైదరాబాద్:**
వినాయక చవితి పండుగ నేపథ్యంలో నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. బియ్యం, వంట నూనెలు, పప్పులు, కూరగాయల ధరలు 30 నుంచి 150 శాతం వరకు పెరిగినట్లు వినియోగదారులు చెబుతున్నారు. దీంతో పండుగ అవసరాల కోసం కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. పండుగ సమయంలో సాధారణ రోజులతో పోలిస్తే నిత్యావసర సరుకుల కొనుగోళ్లకు అదనంగా రూ.1,500 నుంచి రూ.2,000 వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని మధ్యతరగతి కుటుంబాలు వాపోతున్నాయి. ముఖ్యంగా పూజా సామగ్రి, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, ఇతర పూజా ద్రవ్యాల ధరలు కూడా పెరిగాయి. వినాయక విగ్రహాల ధరలు సైతం



పెరగడంతో పండుగ నిర్వహణ ఖర్చు మరింత భారంగా మారింది. ఇక పాల ధరలు కూడా ప్రజలకు భారంగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో లీటర్ పాలు రూ.80 దాటడంతో రోజువారీ కుటుంబ బడ్జెట్‌పై ప్రభావం పడుతోందని వినియోగదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న తమపై పండుగ వేళ అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగలను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు అధిక ధరలకు సరుకులు విక్రయించకుండా ప్రభుత్వం మార్కెట్లపై నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు. నిత్యావసర ధరలను నియంత్రించేందుకు తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమంగా ధరలు పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## స్పోర్ట్స్

# జూనియర్లు జయహో..

**పసిడితో గర్జించిన అబ్బాయిలు, అమ్మాయిలు..!**

ఏహెచ్‌ఎఫ్ జూనియర్ ఆసియా కప్‌లో భారత్ పంజా విసిరింది. టాప్ గేర్‌లో ఆడిన టీమిండియా ఏకంగా రెండు విభాగాల్లోనూ పసిడితో మెరిసింది. ఆదివారం ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో దక్షిణ కొరియాపై అబ్బాయిల జట్టు జయభేరి మోగించగా.. ఉత్కంఠ పోరులో చైనాకు చెక్ పెట్టారు అమ్మాయిలు. దాంతో.. స్వల్ప వ్యవధిలోనే పోడియం మీద మువ్వన్నెల జెండా రెండుసార్లు రెపరెపలాడింది. అంతేకాదు ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ బెర్తును సొంతం చేసుకుంది. హాకీలో సీనియర్ జట్లు విఫలమైనా.. జూనియర్ టీమ్ మాత్రం పసిడి పతకం కొల్లగొట్టింది. ఆసియా కప్‌లో పురుషుల, మహిళల జట్లు అద్భుత విజయంతో స్వర్ణం సాధించాయి. ఆదివారం టైటిల్ పోరులో అబ్బాయిల బృందం చేతిలో దక్షిణ కొరియా కంగుతినగా.. అమ్మాయిల ధాటికి చైనా తోకముడిచింది. కొరియాతో ఫైనల్లో 4-1తో విజయం సాధించింది పురుషుల జట్టు. ఆట మొదలైన 9వ నిమిషంలోనే అజీత్ యాదవ్ గోల్ చేయగా.. అన్మోల్ ఎక్కా 13వ నిమిషంలో,




ప్రభ్‌దీప్ సింగ్ గోల్‌తో తొలి అర్ధ భాగంలోనే భారత్ పైచేయి సాధించింది. రెండో అర్ధ భాగంలో కొరియా ఖాతా తెరిచినా అశూ మౌర్యలు చెరొక గోల్‌తో టీమిండియా స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందింది. తద్వారా ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ బెర్తు పట్టేసింది. దుర్భేధ్యమైన డిఫెన్స్‌తో టైటిల్ పోరులో అమ్మాయిల జట్టు సైతం గొప్పగా ఆడి చైనాను నిలువరించింది. దుర్భేధ్యమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థిని అడ్డుకున్న టీమిండియా 1-0తో గోల్డ్ మెడల్ కొల్లగొట్టింది. ఈ విజయంతో ఐదో ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ పోటీలకు అర్హత సాధించింది టీమిండియా. సంచలన ప్రదర్శనతో ఆసియా కప్ గెలుపొందిన మహిళల జట్టుకు హాకీ ఇండియా రివార్డులు ప్రకటించింది. స్క్వాడ్‌లోని ప్లేయర్లకు రూ.3 లక్షలు, కోచింగ్ సిబ్బందికి తలా రూ.1.5 లక్షల నగదు బహుమతి ప్రకటించింది.

# భారత క్రికెట్‌లో వింటేజ్ వైబ్స్..
## వైభవ్, ఇషాన్‌ల 1980 లుక్ చూశారా..!

ఇప్పుడు ఎవరి వాట్సాప్ స్టేటస్ చూసినా, డీపీ చూసినా 1980 కాలం నాటి ఫొటోలే కనిపిస్తున్నాయి. ఆ రోజుల్లో తాము ఎలా ఉండేవాళ్లమో చూసుకొని తెగ మురిసిపోతున్నారంతా. సినిమా స్టార్లు, సెలబ్రిటీలు, సామన్య ప్రజలే కాదండోయ్.. భారత క్రికెటర్లు సైతం ఈ ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు. టీ20 సారథి శ్రేయాస్ అయ్యర్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ నుంచి.. యువకెరటం వైభవ్ సూర్యవంశీలు తమ వ అఫ్గనిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికైన స్క్వాడ్‌లోని సభ్యులు తమ ఫొటోలకు వింటేజ్ లుక్ ఇచ్చి థ్రిల్ అయ్యారు. సోషల్ మీడియాలో ఈమధ్య ట్రెండీగా మారిన 1980 లుక్ ఫొటోలు హల్‌చల్ చేస్తున్నాయి. ప్రతిఒక్కరు తమ ఫొటోలు అప్‌లోడ్ చేసి అప్పట్లో తాము ఎలా ఉండేవాళ్లమో చూసి సంబురపడిపోతున్నారు. భారత క్రికెటర్లు సైతం ఈ ట్రెండ్‌ను అనుసరించారు. అఫ్గనిస్థాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ముందు సరదాగా 1980



కాలంలోకి వెళ్లిపోయారు. తమ ఫొటోలను అప్‌లోడ్ చేసి.. అప్పట్లో తమ రూపాన్ని చూసుకొని వామ్.. నేను ఇలా ఉంటానా? అని ఒకింత షాకయ్యారు. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్, ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ, తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, నితీష్ రెడ్డిలు 'ఈ ట్రెండ్ భలేగుంది' అని మురిసిపోయారు. టీమిండియా సభ్యుల ఈ సందడిని వీడియో తీసి.. ఎక్స్‌లో పంచుకుంది బీసీసీఐ

భారత స్క్వాడ్ : శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజూ శాంసన్(వికెట్ కీపర్), ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), తిలక్ వర్మ(వైస్ కెప్టెన్), శివం దూబే, నితీశ్ రెడ్డి, అక్షర్ పటేల్, సుందర్, బుమ్రా, అర్ష్‌దీప్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, యశ్ ఠాకూర్.


# పంత్ మనస్తత్వం పిల్లోడి మాదిరి..
## త్వరలోనే కలిసి డిన్నర్ చేస్తాం..!



: ఐపీఎల్ జట్టు యజమానుల్లో లక్నో సూపర్ జెయింట్స్ బాస్ సంజీవ్ గొయెంకా మిగతా వాళ్లలా కాదని తెలిసిందే. మ్యాచ్ సమయంలోనే కెప్టెన్లపై నోరు పారేసుకొని వార్తల్లో నిలిచే ఆయన తాజా ఇంటర్వ్యూలో రిషభ్ పంత్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పంతొమ్మిదో సీజన్ అనంతరం పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ కు ఇచ్చేయడంపై విమర్శలు వచ్చినా.. మంచి వాతావరణంలోనే ఆ నిర్ణయం తీసుకున్నామని గొయెంకా తెలిపాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంచైజీలో ఒకటైన లక్నో సూపర్ జెయింట్స్ టైటిల్ కోసం నిరీక్షిస్తోంది. కెప్టెన్లను మారుస్తున్నా.. లోగో, జెర్సీ రంగు మార్చినా ఆ జట్టు కథ మారలేదు. ఈ నేపథ్యంలో 19వ సీజన్ సారథి రిషభ్ పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇచ్చేసింది లక్నో. వచ్చే సీజన్‌కు కొత్త కెప్టెన్ వేటలో ఉన్న ఎల్ఎస్జీ యజమాని సంజీవ్ గొయెంకా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పంత్ గురించి కొన్ని విషయాలు చెప్పాడు. 'పంత్ అంటే నాకు చాలా ఇష్టం. అతడు అమాయకుడు. అతడి మనస్తత్వం చిన్న పిల్లోడి మాదిరిగా ఉంటుంది. 19వ సీజన్ తర్వాత అతడిని ఢిల్లీకి అప్పగించడం అనేది మంచి వాతావరణంలోనే జరిగింది. చివరిసారి మేము మాట్లాడుకున్నప్పుడు ఇదొక్కటే విషయం కాకుండా ఇతర అంశాలు చర్చించాం. ఢిల్లీ తరఫున అతడు రాణించాలని కోరుకుంటున్నా. త్వరలోనే మేమిద్దరం డిన్నర్ చేయబోతున్నాం' అని గొయెంకా వెల్లడించాడు.

**మరీ చవకగా..**
ఐపీఎల్ 18వ సీజన్ మెగా వేలంలో పంత్‌ను ఏకంగా రూ.27 కోట్లకు కొన్నది లక్నో. కానీ, అతడి సారథ్యంలోనూ ఆ జట్టు నిరాశపరిచింది. పంతొమ్మిదో సీజన్‌లో అయితే మరీ చెత్త ఆటతో అట్టడుగున నిలిచింది. దాంతో.. పంత్‌పై వేటు వేసింది లక్నో. అతడు కూడా ఫ్రాంచైజీ మారాలని అనుకున్నాడు. పరస్పర ఆమోదంతో లక్నో, ఢిల్లీ మధ్య మార్పిడి ఒప్పందం జరిగింది. ఈ అగ్రిమెంట్‌లో భాగంగానే రూ.15 కోట్లకే పంత్‌ను ఢిల్లీకి ఇచ్చేసి.. కుల్దీప్ యాదవ్‌ను రూ.13.5 కోట్లకు తీసుకుంది ఎల్ఎస్జీ. మెగా వేలంలో లక్నో కొన్న ధరతో పోలిస్తే.. పంత్‌ను ఢిల్లీ చవకగానే దక్కించుకుంది.

# రూ. 2 కోట్ల బడ్జెట్‌తో వచ్చి రూ. 200 కోట్లు కొల్లగొట్టిన 'హనుమాన్ అంశ్'!



భక్తి ప్రధానాంశంగా తెరకెక్కిన చిన్న సినిమా 'హనుమాన్ అంశ్' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలీ బాబా జీవితం మరియు బోధనల ఆధారంగా కేవలం రూ. 2 కోట్ల అతి తక్కువ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం, ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద రూ. 200 కోట్ల కలెక్షన్ల మైలురాయిని దాటి సరికొత్త చరిత్ర సృష్టించింది. విడుదలైన తొలి రోజు కేవలం రూ. 10 లక్షలతో ప్రారంభమైన ఈ సినిమా, మౌత్ టాక్ ద్వారా అద్భుతంగా పుంజుకుంది. ఆ తర్వాత క్రమంగా వసూళ్లు పెంచుకుంటూ పోయి బడ్జెట్‌కు దాదాపు 100 రెట్లు లాభాలను ఆర్జించి, తక్కువ బడ్జెట్‌తో వచ్చి ఈ స్థాయి రికార్డు సృష్టించిన అత్యంత చిన్న భారతీయ చిత్రంగా నిలిచింది.ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద భారీ అంచనాల మధ్య విడుదలైన 'మిర్జాపూర్: ది మూవీ' మరియు అక్షయ్ కుమార్, సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్న 'హైవాన్' వంటి పెద్ద చిత్రాలను సైతం ఈ సినిమా కలెక్షన్ల పరంగా వెనక్కి నెట్టడం విశేషం. ఆరు వారాలు పూర్తి చేసుకున్నప్పటికీ థియేటర్లలో ఈ చిత్రానికి ఆదరణ ఏమాత్రం తగ్గలేదు. విశాల్ చతుర్వేది దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో షోభినవ్ సత్య ప్రధాన పాత్రలో నటించారు. తల్లి మరణం తర్వాత జీవితం, మరణం గురించిన నిజాలను వెతుకుంటూ ఉత్తర భారతదేశంలో ఆధ్యాత్మిక ప్రయాణం సాగించి, చివరికి ప్రముఖ సన్యాసి నీమ్ కరోలీ బాబాగా మారిన ఒక యువకుడి హృద్యమైన ప్రయాణమే ఈ చిత్ర కథాంశం.




# ఆకట్టుకుంటున్న 'హ్యాపీ జర్నీ' ట్రైలర్!

## ఏడుగురు మహిళల విభిన్న ప్రయాణం..

భిన్నమైన మనస్తత్వాలు కలిగిన కొంతమంది మహిళలు ఒకే ట్రిప్‌కు వెళ్తే ఎలాంటి సరదా సంఘటనలు, ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటాయనే విభిన్న కథాంశంతో వస్తున్న తాజా చిత్రం 'హ్యాపీ జర్నీ'. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలయ్యి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. టాలీవుడ్ సీనియర్ నటి అన్నపూర్ణ, ఆమని, ప్రముఖ యాంకర్ జాన్సీలతో పాటు వంశీ, పాయల్ రాధాకృష్ణ, సునయన, రవి శివతేజ, జినీష అలిశెట్టి, రూప శ్రీనివాస్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.వివిధ తరాలకు చెందిన ఏడుగురు మహిళలు యూరప్ ట్రిప్ నేపథ్యంలో సాగే ప్రయాణమే ఈ సినిమా ప్రధాన కథాంశం. మొదట్లో భిన్నమైన అభిప్రాయాల కారణంగా వారి మధ్య జరిగే చిన్న చిన్న గొడవలు, సరదా సంభాషణలు, ఆ తర్వాత ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ప్రయాణాన్ని ఎలా సాగించారనే భావోద్వేగపూరిత అంశాలతో ట్రైలర్‌ను చాలా ఆసక్తికరంగా కట్ చేశారు.కొత్త సినిమాలు చూడండి అభిరామ్ నాయుడు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని గుట్ట ప్రొడక్షన్స్, కమలాకర్ ఫిలిం కార్పొరేషన్ పత్షలపై గుట్ట బాలాజీ, గుండాల కౌశిక్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి యువ సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర బాణీలు అందిస్తుండగా, మణికంఠ సుబ్రమణియన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. మంచి వినోదం, సెంటిమెంట్ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన ఈ 'హ్యాపీ జర్నీ' చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# యూత్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ప్రణమ్ దేవరాజ్ 'శ్రీరస్తు'..

## పోస్ట్ ప్రొడక్షన్ పనులు షురూ!




నటుడు ప్రణమ్ దేవరాజ్ కథానాయకుడిగా, టాలెంటెడ్ బ్యూటీ సంజనా ఆనంద్ హీరోయిన్‌గా నటిస్తోన్న తాజా చిత్రం 'శ్రీరస్తు'. హరి క్రియేషన్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా శంకర్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. పెండ్లిమడుగు హరి కృష్ణ గౌడ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో ఏకకాలంలో ద్విభాషా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.కుటుంబ విలువలకు పెద్దపీట వేస్తూనే, సరికొత్త యూత్ ఫుల్ కామెడీ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని మలుస్తున్నారు. ముఖ్యంగా హీరో హీరోయిన్ల మధ్య సాగే క్యూట్ లవ్ స్టోరీ, వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకే ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. అన్ని వర్గాల ప్రేక్షకులను, ముఖ్యంగా యువతను ఈ సినిమా కచ్చితంగా ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో మరో ప్రత్యేక ఆకర్షణగా కన్నడ స్టార్ హీరో ప్రజ్వల్ దేవరాజ్ కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. వీరితో పాటు సుమన్, దేవి ప్రసాద్, ఆమని, చైత్ర రాయ్, ప్రసాద్ బెహ్రా, రవి ప్రకాష్, రవి శివ తేజ వంటి అనుభవజ్ఞులైన ప్రముఖ నటీనటులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, ఈ సినిమాకు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర అద్భుతమైన బాణీలు సమకూరుస్తున్నారు. బాల సరస్వతి సినిమాటోగ్రఫీ, శ్రీ వర్కల ఎడిటింగ్, కృష్ణ మాయ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలు సినిమా స్థాయిని మరింత పెంచుతున్నాయి. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ అల్లరితో కూడిన కుటుంబ కథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# ఎన్టీఆర్ 'డ్రాగన్'లో అదిరిపోయే ఇంటర్వెల్ ఫైట్..

## రెండు వారాల పాటు భారీ యాక్షన్ షూట్!



యంగ్ టైగర్ ఎన్టీఆర్, మాస్ యాక్షన్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'డ్రాగన్' సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో మొదటి నుంచే ఈ ప్రాజెక్ట్‌పై భారీ హైప్ ఉంది. ఇప్పటివరకు సినిమా నుంచి వచ్చే ప్రతి చిన్న అప్‌డేట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం సినీ వర్గాల్లో చర్చకు వస్తోంది. సినిమాలో కీలకమైన ఇంటర్వెల్ యాక్షన్ ఎపిసోడ్‌ను భారీ స్థాయిలో చిత్రీకరించేందుకు మేకర్స్ ప్రత్యేకంగా ఓ భారీ సెట్‌ను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.'డ్రాగన్' సినిమాలో ఇంటర్వెల్ సీక్వెన్స్‌కు చాలా ప్రాధాన్యత ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే సాధారణ లొకేషన్‌లో కాకుండా ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించి యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు చిత్రబృందం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.ఈ సెట్‌లో దాదాపు రెండు వారాల పాటు వరుసగా యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరగనుందని సమాచారం. ముఖ్యంగా ఎన్టీఆర్‌ను మాస్ యాక్షన్ అవతార్‌లో చూపించేలా ఈ ఎపిసోడ్‌ను రూపొందిస్తున్నట్లు టాక్. ఈ భారీ యాక్షన్ బ్లాక్‌కు ప్రముఖ స్టంట్ డైరెక్టర్ పీటర్ హెయిన్ నేతృత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఆయన పర్యవేక్షణలో ఎన్టీఆర్‌పై కీలకమైన ఫైట్స్‌ను చిత్రీకరించనున్నారని సమాచారం. ప్రశాంత్ నీల్ సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలకు ప్రత్యేకమైన శైలి ఉంటుందనే విషయం తెలిసిందే. అలాంటి దర్శకుడితో ఎన్టీఆర్ వంటి పవర్‌ఫుల్ పెర్ఫార్మర్ కలవడంతో ఈ యాక్షన్ ఎపిసోడ్ ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో మరింత పెరుగుతోంది. వచ్చే నెల చివరి వారంలో ఈ భారీ సెట్‌లో షూటింగ్ ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక ఎన్టీఆర్ ఇటీవల అనూహ్యంగా గాయపడిన విషయం తెలిసిందే. ఆ గాయానికి విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తయినట్లు సమాచారం. ప్రస్తుతం తారక్ వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారని తెలుస్తోంది. పూర్తిగా కోలుకున్న తర్వాతే షూటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. దీంతో రాబోయే షెడ్యూల్స్‌ను ఎన్టీఆర్ ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా చిత్రబృందం ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. డ్రాగన్ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ను పూర్తిగా రంగులమయంగా, వైవిధ్యమైన విజువల్ టోన్‌లో చూపించనున్నారని టాక్ వినిపిస్తోంది.


Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365